

3వ నివేదిక అక్టోబర్ 17, 2026

# "నా జీవితాన్ని మార్చండి"

**మైకేల్ - ఫిన్లాండ్**

తాను విడిచిపెట్టలేని అలవాట్ల ఊబిలో చిక్కుకుపోయి, నిరాశలో ఉన్న ఒక టీనేజ్ యువకుడు మైకేల్, "నువ్వు గనుక ఉంటే, నా జీవితాన్ని మార్చు." అని దేవునికి ఒక సాధారణమైన ప్రార్థన చేసాడు.

మైకేల్, ఫిన్లాండ్ లోని ఒక సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ గృహంలో పెరిగాడు. అతని తండ్రి నాల్గవ తరం సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కుటుంబానికి చెందినవాడు . అతని తల్లి , మైకేల్ తండ్రిని వివాహం చేసుకున్న కొద్దికాలం తరువాత ఎడ్వెంటిస్ట్ సువార్త సభల ద్వారా ఎడ్వెంటిస్ట్ విశ్వాసాన్ని కనుగొన్నారు. తరువాత ఆమెగర్భవతిగా ఉన్నప్పుడు తన బిడ్డను దేవుని సేవకు సమర్పిస్తానని ఒక వాగ్దానం చేసుకొనెను.

చిన్న పిల్లవాడిగా, మైకేల్ తల్లి చేసుకున్న వాగ్దానాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేకపోయినను , అతను 3 సంవత్సరాల వయసులో వారి ఇంట్లో లివింగ్ రూమ్ లో ఒక పాస్టర్ గా నటించి ,"హోమ్ చర్చి" నడిపించినట్లు గుర్తుంది. అతను 11 సంవత్సరాల వయసులో బాప్టిస్మం పొందాడు. అది దేవుని నడిపింపు అని భావించాడు. ఆ తరువాత కొంత కాలానికి

అతని కుటుంబం ఫిన్లాండ్ లోని ఒక గ్రామీణప్రాంతానికి వెళ్లింది, అక్కడ ఎడ్వెంటిస్ట్ చర్చి చిన్నది మరియు మైకేల్ ఒకవైపు విశ్వాసిగా మరియుమరొకవైపు "సామాజిక వర్గపు మైనారిటీలుగా ఒంటరిగా ఉన్నట్లు భావించాడు.

ఎక్కువమంది ఉన్న ఒక గ్రూప్ లో భాగం కావాలనే తీవ్రమైన కోరికతో, అతను తన యుక్తవయస్సు ప్రారంభ సంవత్సరాలలో ధూమపానం, మద్యపానం మరియు పార్టీలకు వెళ్లడం ప్రారంభించాడు. వారాంతాలు మద్యంతో నిండిపోయేవి, మరియు కొన్నిసార్లు విశ్రాంతి దినాలలో అతను హ్యాంగోవర్తో వచ్చి చర్చిలో వెనుకవరుసలో కూర్చొని ఉండేవాడు.

అతను దేవుడిపై నమ్మకాన్ని ఎన్నడూ వదులుకోలేదు, కానీ విశ్వాసానికి మరియు ప్రపంచ ఆకర్షణకు మధ్య నలిగిపోతున్నట్లు భావించాడు. ప్రతి ఏటా ఎడ్వెంటిస్ట్ లు నిర్వహించు సమ్మర్ క్యాంపులు మైకేల్ దేవుని వైపు ఆకర్షితుడయ్యేటట్లు చేసేవి. కానీ అతడు తిరిగి పాఠశాలకు వెళ్ళినప్పుడు, తన అలవాట్లను మార్చుకోలేకపోయేవాడు.

15 ఏళ్ల వయసు వచ్చేసరికి, అతనిలో ఆధ్యాత్మిక సంఘర్షణ అత్యంత క్లిష్టమైన దశకు చేరుకుంది. “నేను తీసుకున్న కొన్ని నిర్ణయాల పట్ల తీవ్రంగా పశ్చాత్తాపపడ్డాను,” అని అతను గుర్తుచేసుకున్నాడు.

ఒక సమ్మర్ క్యాంపులో అతిథిగా వచ్చిన ప్రసంగీకుడు, ఏ రీతిగా అతడు జీవితంలో పరివర్తన చెందాడో, అతని సాక్ష్యాన్ని పంచుకున్నాడు . వెనుక వరుసలో కూర్చొని,ఆయన సాక్ష్యం వినిన మైకేల్,ఇలా తలంచాడు” నాకు 25 ఏళ్లు వచ్చినప్పుడు, నేను కూడా మంచి జీవితాన్ని పొందుతాను”అనుకున్నాడు.

అటువంటి గందరగోళంలో సహితము, మైకేల్ తనను ఎవరో పిలుస్తున్నట్లున్న నిశ్శబ్ద పిలుపును గ్రహించాడు. అతడు వారాంతమంతా విందులు, వినోదాలతో గడిపిన తర్వాత ఒక రోజు అర్ధరాత్రి, రైల్వే స్టేషన్లో అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ మైఖేల్ తనలో తాను ఇలా ప్రశ్నించుకున్నాడు: “నేను ఎలాంటి వ్యక్తిగా మారుతున్నాను?” తిరిగి తన హాస్టల్ గదికి వచ్చిన తర్వాత, అతను నిజాయితీగా ఇలా ప్రార్థించాడు: “దేవా, నాకు విందులు, వినోదాలతో కూడిన ఈ జీవనశైలి అంటే నిజంగా చాలా ఇష్టం. దీనిని మానుకోలేను. కానీ, మీరు నిజంగా ఉంటే, ఒకవేళ నా జీవితమును మార్చాలనుకుంటే, నన్ను మార్చండి” అని మరలా దేవునిని ప్రార్థించాడు.మైకేల్ జీవితంలో కలిగిన పరివర్తన అతని స్వంత క్రమశిక్షణ ద్వారా కాదు కానీ, తనను తాను పూర్తిగా దేవునికి సమర్పించుకొనుట ద్వారా కలిగినది.

భిన్నమైన దేనికోసమో తాను ఆరాటపడుతున్నానని మైకేల్ కనుగొన్నాడు . తన చెడు అలవాట్లను మానేశాడు మరియు దేవుని యందు విశ్వాసం కలిగియున్న స్నేహితులతో సమయం గడపడం ప్రారంభించాడు. ఒక రోజు సాయంత్రం, ప్రార్థన ముగించిన తర్వాత, మైకేల్ ఎటువంటి భావోద్వేగాలకు గురి కాలేదు.” నేను ఇంతకుముందున్నట్లుగా లేను.ప్రతిదీ మార్చబడింది” అని అన్నాడు.

వెంటనే, దేవుడు మైకేల్ ని తన సేవ కొరకు ఊహించని మార్గములో ఉపయోగించడం ప్రారంభించాడు ఒక సబ్బాతు మధ్యాహ్నం, మైకేల్ కు ఏమీ తోచక ఒక షాపింగ్ మాల్ లో తిరుగుచున్నప్పుడు దేవుని గురించి తెలియని వారితో మాట్లాడవలెనను తలంపు మైకేల్ కు కలిగెను. అయితే, దేవుని గురించి మాట్లాడటానికి తనకు అర్హత లేదని భావించెను. “కానీ, నేను మాట్లాడటం ప్రారంభించినప్పుడు నప్పుడు, ప్రజలతో మాట్లాడవలసినది దేవుడు నాకు బోధిస్తున్నట్లుగా అనిపించింది.ఆ అనుభవం నా పరిచర్య ప్రయాణానికి నాంది పలికింది” అని మైకేల్ అన్నాడు.

హైస్కూల్ చదువు పూర్తయ్యాక, మైకేల్ ఆస్ట్రేలియాలో ఒక మిషన్ శిక్షణా కార్యక్రమంలో చేరాడు. అక్కడ అతనికి తన స్వదేశమైన ఫిన్లాండ్లో ఒక చర్చిని స్థాపించాలన్న

ఒక కల వచ్చింది. 2019లో, అతను చర్చి నాయకులను సంప్రదించి, హెల్సింకిలో ఒక కొత్త పరిచర్య కోసం జరిగిన ప్రారంభ ప్రణాళికా ప్రయత్నాలలో భాగమయ్యాడు.

ఆ తర్వాత 2020 వచ్చింది. కరోనా మహమ్మారి కారణంగా ప్రణాళికలు ఆగిపోయాయి, విదేశాల్లో ఉన్న తాను ప్రేమించిన యువతికి మైకేల్ దూరమయ్యాడు, అతని ఆర్థిక వనరులు హరించుకుపోయాయి మరియు అతను తీవ్ర నిరాశలో కూరుకుపోయాడు. నిద్రలేమి మరియు ఒంటరితనంతో సతమతమవుతూ, దేవుడు తనకు అంత గొప్ప ఆశను కల్పించి, మళ్లీ దానిని ఎందుకు దూరం చేశాడో అని అతను ప్రశ్నించుకున్నాడు. అయినప్పటికీ, ఆ క్లిష్ట సమయంలో కూడా దేవుడు నిశ్శబ్దంగా తన కార్యాన్ని జరిగిస్తూనే ఉన్నాడు.

ఆ వేసవిలో, దేవుని సేవపై ఆసక్తి ఉన్న కొందరితో కలిసి ఒక చిన్న బృందం ఏర్పడింది. ఆ తర్వాత, నెల రోజుల కన్నా తక్కువ వ్యవధిలోనే వారికి ఒక ఇల్లు అందుబాటులోకి వచ్చింది. 2020 ఆగస్టు నాటికి, "ఒయికోస్ హౌస్" తలుపులు తెరుచుకున్నాయి. విశ్వాసంతో వేసిన ఒక స్థిరమైన అడుగుగా ప్రారంభమైనది, ఇప్పుడు ఒక శక్తివంతమైన సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చిగా ఎదిగింది. ప్రతి సబ్బాతునాడు, యువకులు బైబిల్ అధ్యయనం, ఆరాధన, కలిసి భోజనం చేయడం మరియు సహవాసం కోసం ఈ ఇంట్లో సమావేశమవుతారు. 30కి పైగా దేశాలకు చెందిన ప్రజలు, అనేక నేపథ్యాల నుండి వస్తారు, ఇది విశ్వాసం నిజమైనదిగా అనిపించే ఒక ఆత్మీయమైన, స్వాగతించే వాతావరణాన్ని సృష్టిస్తుంది.

గడిచిన ఆరు సంవత్సరాలలో, "ఒయికోస్ హౌస్" ద్వారా వందలాది మంది దేవునిని తెలుసుకున్నారు. వారిలో చాలామంది బాప్తిస్మం తీసుకున్నారు. మరికొందరు విశ్వాసంలో మరింత బలపడి సంఘ నాయకత్వంలోకి అడుగుపెట్టారు. ఒకప్పుడు ఆధ్యాత్మిక విషయాల కోసం వెదికిన యువకులు ఇప్పుడు ఒక ఆధ్యాత్మిక కుటుంబాన్ని కనుగొన్నారు. మైకేల్ ఇప్పుడు దేవుని హస్తాన్ని స్పష్టంగా చూస్తున్నాడు. ఒయికోస్ హౌస్‌కు ఇప్పుడు ఉన్న స్థలం సరిపోవడం లేదు. ఇప్పుడు మైకేల్ కు ఉన్న కల మరింత పెద్దది: ఇంకొక చర్చిని స్థాపించి, ఫిన్లాండ్ అంతటా మంచి సేవ చేసే యువ నాయకుల కొత్త తరాన్ని పెంచడం.

ఈ త్రిమాసంలో, 13వ సబ్బాతు కానుకలో కొంత భాగం, "ఒయికోస్ హౌస్" నుండి భవిష్యత్తులో స్థాపించబడే బ్రాంచ్ చర్చిలకు మద్దతు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. ఈ చర్చిలు విశ్వాసంతో, నిజాయితీ ప్రార్థనలతో జీవితాలు మార్చబడే ప్రదేశాలుగా ఉన్నాయి.